# జైలులో

మోహనరావు

రావిచెట్టుమీద పక్షులు కలకలధ్వనులతో మేల్కొలుపు గీతాలుపాడుతున్నాయి- జైలుగార్డు అనుమతిలేకుండా సూర్యకాంతి మా గదులలోకి ప్రవేశిస్తున్నది- వాచరు ఏడు గంటలు కొట్టాడు వార్డరువచ్చి తాళాలు తీస్తున్నాడు. ఒక్కొక్కరమే సర్కసు బోనులలోని సింహాలమాదిరిగా బయటకు వచ్చాము.

తాత బొగ్గుపొడి, తాటాకు మాకు యిచ్చాడు- కొంతమంది క్రిమినల్ ఖైదీలు జైలు అంతా వూడుస్తున్నారు. వాళ్లల్లో ఒక అతనికి యాభై సంవత్సరాలుంటాయి. సన్నగా పొడుగ్గా ఉన్నాడు "చల్ మోహన్ రంగా నాకు నీకు .. "అని వాడు లౌడ్‌స్పీకరు పాడినట్లు పాడుతూ మధ్యమధ్య 'ఏయ్' సరిగా ఊడువు అని ప్రక్కనూడిచేవారిని గదమాయిస్తూ ఊడుస్తున్నాడు.

"ఎవరు తాతా అతను?" అని అడిగా నేను జైలులో తాతకు తెలియని వ్యక్తి లేడుగనుక.

తాత పద్దెనిమిదో ఏటనుంచీ కాంగ్రెసు సభ్యుడు. 42, ఆగస్టు ఉద్యమం తరువాత అతివాది ఇరువై రెండు సంవత్సరాల రాజకీయ జీవితంలోనూ ఆయన జీవితానికి రెట్టింపు సారులు జైలు చూచి ఉంటాడు తాతవయసు నలభై సంవత్సరాలు. "అతనా ఆ సాయిబా చాలా ఉందిలే కథ" అన్నాడు తాత.

శానిటరీ ఇన్‌స్పెక్టరు రామయ్య వర్కర్లకు పదవ వార్డులో డ్యూటీ వేసినట్లు ప్రజంటువేసి తన ఇంట్లో చాకిరీ చేయించుకోవడం ఉదహరిస్తూ "వీళ్లు ఊడ్చినందుకు శిక్ష తగ్గించుతారా లేక వెట్టి చాకిరి చెయిస్తున్నారా? అసలు ఊడవాలని జైలుమాన్యుయల్‌లో ఉన్నదా!" అన్నాడు రాజా.

"చాకిరీ చేసినందుకు శిక్ష తగ్గించటం యేమీ లేదు. సబ జైలులో ఊడవాలని రూలులేదు. ఊడిస్తే పాలడబ్బారేషన్ కూటికంటే కాస్త ఎక్కువ పెట్టిస్తాడు వార్డరు. ఆ కూటికోసం పోటీలుపడి ఊడుస్తారు" అని చెప్పాడుతాత.

నేను తాతను మళ్లీ అడిగాను అతని కథ చెప్పమని-

కాఫీ (గంజి) ఇస్తున్నారు తెచ్చుకొందామా అన్నాడు రాజా.

"అది పంథొమ్మిది వందల నలభైరెండు" అని మొదలుపెట్టాడు తాత

రాజా కాఫీమాట మాని కూర్చున్నాడు. తాత చెప్పేది వినటం మానితే కొంత విజ్ఞానం పోగొట్టుకోవడమని అతనికి తెలుసు.

"మా అందరిని అరెస్టుచేసి బళ్ళారి జైలుకు పంపారు. అప్పుడు కొందరితోపాటు నాకుగూడా సెకండుక్లాసు ఇచ్చారు. ఒకొక్క రాజకీయ ఖైదీకి ఒక క్రిమినల్ ఖైదీని ఇచ్చేవారు. వీళ్ల తోడడము గది శుభ్రముచేయడంలాంటి పనులకు ఉపయోగించటానికి- ఇతను నా గది ఊడ్చేటందుకు నియమించబడ్డాడు. అప్పుడు చెప్పాడు తన జీవితం- అదే ఇప్పుడు మీకు చెప్తున్నాను.

అతనిపేరు సత్తార్. అతని తాత చాలా ఆస్తిపరుడు- ఇప్పుడు ఇస్లాంపేటలో బీడీ ఫ్యాక్టరీ బిల్డింగు ఉన్నదే అది ఇతని తాత కట్టించింది. అతని తండ్రి తాత సంపాదించిన ఆస్తి త్రాగుడు, వ్యభిచారం, జూదంక్రింద బూడిదలో పన్నీరు పోసి సత్తారు తొమ్మిది సం॥ పిల్లవాడప్పుడు ఈ లోకాన్ని వదలిపెట్టాడు-సత్తారికి కొంతమంది పోకిరీమిత్రులు దొరికారు ఆ మిత్రులు కాపరం

ఉంటున్న ఇళ్ళ గోడలు దూకి చెట్లనున్న పళ్లు, పూలు, దొడ్లో ఎవరులేకుండా ఉంచే బావిదగ్గర వదలిపెట్టిన చెంబులు బిందెలు ఇలాంటివి దొంగతనం చేస్తూ ఉండేవారు సత్తారుకూడా వీ టన్నిటిలో భాగంపుచ్చుకునేవాడు. ఒకసారి ఎక్కడో వెండిగ్లాసు కాజేసి అమ్ముతుంటే పట్టుకున్నారు అప్పుడు అతని వయస్సు 12 సం॥ పట్టుకున్న వాళ్ళు పోలీసు స్టేషనుకి తీసుకువెళ్ళకుండా రెండు తన్ని వదలిపెట్టారు. అతనికి 20 సం॥ 'వచ్చే టప్పటికి ఇలాంటివి చాలా జరిగై. 2, 3, సార్లు జైలుకూడా చూచాడు ఇప్పుడు పగలు చిన్న చిన్న దొంగతనాలు మానేసి సత్తార్ ముఠా అనే 8 మందితో (ముఠాలో ఒక మెంబరు పోలీసు ఇతను ఇచ్చే ఇన్ఫర్ మేషన్ వల్ల సత్తార్ చాలా కేసులలో తప్పు కున్నాడు ) రాత్రి దొంగతనాలు మొదలుపెట్టాడు. ఒకరోజు రాత్రి ఒక షావుకారు ఇంటికి కన్నంవేస్తే ఒక్కొక్కరికి 5 వేలు వచ్చినై. సత్తార్ ముఠావేసిన కన్నాల్లో కల్లా పెద్ద మొత్తం దొరికింది ఇదే. ఆ డబ్బుతో సత్తారు పెళ్ళిచేసుకున్నాడు. సత్తార్ చాలా దొంగతనాలు చేశాడు ప్రతి ట్రిప్పుకి 4,5 వందలు తక్కువ దొరికేవిగాదు కొన్ని సమయాల్లో పట్టుపడకపోలేదు అతను పట్టుబడ్డ మొత్తం కేసులకు 17 సం॥ జైలు శిక్షపడ్డాడు. ఇంకొన్నాళ్ళు మా తాతగారు నాకు ఖమ్మం జైల్లో కలసినప్పుడు ఒక హోల్ సేల్ సిగరెట్ షాప్కి కన్నంవేసి పట్టుపడితే 1 సం॥ శిక్షించారు. అప్పుడు ఆ శిక్ష గడుపుతున్నాడు. ఇప్పుడు ఆంజనేయులు గుళ్లో దేవుడు ఒంటిమీదనున్న నగలు కొట్టివేస్తే ఆ కేసు విచారణ జరుగుతూవున్నది" అని తాతకట్టె, కొట్టె. తెచ్చే ఇనే మూడుమాటలలో సత్తార్ కథ పూర్తి చేశాడు. ..

"అయితే తాతా ఇన్నిసార్లు కన్నాలువేసి సంపాదించిన డబ్బంతా ఏంచేశాడు" అన్నాను, నేను నాకు వచ్చిన చిన్న సందేహంతీర్చుకోటానికి.

"ఏంచేశాడు పోలీసువారికి లంచాలు, చీట్లపేక, ముండలు, త్రాగుడికి జల్సా చేశాడు. చెప్పాడు తాత

అట్లా దుబారాగా ఖర్చుచేయకపోతే చిన్న వ్యాపారం పెట్టుకొని జీవితం గడపకూడదు అన్నాడు. ఆదర్శజీవితంగడపటం కష్టమని తెలియనిరాజా,

" ఆ మాత్రం అతనిబుర్ర పనిచేస్తే బాగానే ఉండేది బుర్ర పనిచేయటానికి అతను చదివిన విజ్ఞానం ఏది, అతను చదువుతుంటే దొంగతనాలే చేశేవాడు కాదేమో అన్నాడు తాత

..రిక్షావాడి కష్టానికి పావలా ఇవ్వటానికి చచ్చే ప్లీడరిని గుర్తుకు తెచ్చుకుంటూ చదువుకుంటేమాత్రం బుర్ర పనిచేస్తుందని నమ్మకం ఏమిటి అన్నానేను

కొంత గాకపోయినా కొంత వినయం అన్నాడు తాత....

అతనికి పిల్లలు లేరా

లేకేం అదుగో ఆ విగ్గులాంటి జీబురు తలతను ఈతని కొడుకే-మొన్న మార్కెట్టు దగ్గర గారడీచేస్తుంటే ఆ జనంలో ఎవరిజేబులోనో చెయ్యివేసి దొరికితే ఒక నెల శిక్షవేశారు

"దొంగతనానికి మూలకారణం ఏమిటి" అన్నాను.

. దొంగతనానికి మూలకారణం దరిద్రాన్నీ నిరక్షరాశ్యతని నిర్మూలించలేని ప్రభుత్వం అన్నాడు తాత ఊడ్చేవాళ్లు మావేపు వచ్చి "లేవండి మట్టి మీదపడుతుంది" అని లేవగొట్టి వాళ్ల మట్టి వూడుస్తూ వెళ్లారు....